ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

ప్రాంతీయ వార్తలు

తేది: 04.07.2026 సమయం: 18.10 గంటలు

ముఖ్యాంశాలు

1. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి 20 ఏళ్ల రాజకీయ ప్రస్థానాన్ని పురస్కరించుకుని , ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా , మిడ్జిల్‌లో ఏర్పాటు చేసిన భారీ బహిరంగ సభ లో పలువురు ప్రసంగిస్తున్నారు.

2. హైదరాబాద్ , సింగరేణి భవన్‌లో జరిగిన ఉన్నత స్థాయి సమీక్షా సమావేశం లో కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి పలు సూచనలు చేశారు.

3. బీఆర్ఎస్ , కాంగ్రెస్ పార్టీలు అవినీతి పరిపాలనతో తెలంగాణ రాష్ట్రాన్ని 10 లక్షల కోట్ల అప్పుల్లోకి నెట్టి వేశారని కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ విమర్శించారు.

4. వివిధ కీలక రంగాలలో సన్నద్ధతను సమీక్షించేందుకు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు తెలంగాణ జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు.

**రేవంత్ రెడ్డి**

ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా , మిడ్జిల్ మండలం జడ్పీటీసీగా 20 ఏళ్ల క్రితం తన రాజకీయ ప్రస్థానాన్ని ప్రారంభించిన ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి... ఆ విజయానికి సహకరించిన నాయకులు, కార్యకర్తలను ఈరోజు ఆత్మీయంగా కలుసుకున్నారు. జిల్లా నాయకులు , అనుచరులతో నిర్వహించిన ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొన్న ఆయన... పాత మిత్రులతో కలిసి ఆనాటి ఎన్నికల జ్ఞాపకాలను నెమరువేసుకున్నారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు రేవంత్‌రెడ్డితో తమకున్న అనుబంధాన్ని గుర్తు చేసుకుంటూ రాజకీయ

ప్రస్థానాన్ని అభినందించారు. మిడ్జిల్ మండల కేంద్రంలో నిర్వహించిన బహిరంగ సభలో ముఖ్యమంత్రి మాట్లాడుతూ...

బైట్ ... రేవంత్ రెడ్డి, ముఖ్యమంత్రి

పిటిసి, మహబూబ్ నగర్

**కిషన్ రెడ్డి**

హైదరాబాద్, సింగరేణి భవన్‌లో సంస్థకు సంబంధించి ఈరోజు ఉన్నత స్థాయి సమీక్షా సమావేశం జరిగింది. ఈ సమావేశానికి కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా కిషన్ రెడ్డి మాట్లాడుతూ... కార్మికుల దుస్తులు ధరించడాన్ని తాను ఎంతో గర్వంగా భావిస్తున్నట్లు, ఇది కేవలం యూనిఫామ్ మాత్రమే కాదని , కార్మికుల శ్రమ , ధైర్యం, అంకితభావానికి, వారి చెమట చుక్కకు ప్రతీక అని కొనియాడారు. బొగ్గు కార్మికుల సమస్యలపై ఏ సమావేశానికి వెళ్లినా ఆయా కంపెనీల యూనిఫామ్ ధరించే సాంప్రదాయాన్ని కొనసాగించడం సంతృప్తిని ఇస్తోందన్నారు. దేశ ఇంధన భద్రతకు అండగా నిలుస్తున్న ప్రతి సింగరేణి కార్మికుడికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

HYD -PTC

**BANDI SANJAY:**

బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలు అవినీతితో తెలంగాణ రాష్ట్రాన్ని 10 లక్షల కోట్ల అప్పుల్లోకి నెట్టి వేశాయని కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ తీవ్రంగా విమర్శించారు. వేములవాడలో వివిధ అభివృద్ధి పనులను ప్రారంభించిన అనంతరం ఆయన మాట్లాడుతూ... అవినీతి పాలన వల్ల తెలంగాణ భవిష్యత్తులో శ్రీలంక , పాకిస్తాన్ దేశాల తరహాలో ఆర్థిక సంక్షోభంలో కూరుకుపోయే ప్రమాదం ఉందని హెచ్చరించారు. ఈ అప్పుల ఊబి నుండీ రాష్ట్రం బయటపడాలంటే తెలంగాణలో డబుల్ ఇంజన్ సర్కార్ రావాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. గ్రామాల అభివృద్ధి కోసం కేంద్ర ప్రభుత్వం ఆర్థిక సంఘం నిధులను నేరుగా

కేటాయిస్తుంటే, ఇక్కడి పాలకులు ఆ నిధులను పంచాయతీ ఉద్యోగుల జీతాల కోసం మళ్లిస్తున్నారని బండి సంజయ్ ఆరోపించారు.

**DESK**

**రాంచందర్ రావు**

హైదరాబాద్, నాచారంలోని ఢిల్లీ పబ్లిక్ స్కూల్ లో 'గ్లో పీస్ ' అంతర్జాతీయ శాంతి సదస్సు ఈరోజు జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బిజెపి తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్.రాంచందర్ రావు హాజర య్యారు. ఈ సందర్భంగా ఆయ న మాట్లాడుతూ ... ప్రస్తుత అంతర్జాతీయ సంక్షోభ పరిస్థితుల్లో ప్రపంచవ్యాప్తంగా శాంతిని నెలకొల్పడానికి ప్రధాని నరేంద్ర మోదీ ఏకైక ఆశాకిరణమని పేర్కొన్నారు. ఈ సదస్సు ద్వారా పాఠశాల విద్యార్థులు , ఇతరులు కలిసి ప్రపంచ శాంతిని ఆకాంక్షిస్తూ ప్రధాన మంత్రి నరేంద్రమోదీకి లక్ష పోస్ట్ కార్డులను పంపుతున్నట్లు తెలిపారు. స్కూల్ యాజమాన్యం 'జనజాగృతి'లో భాగంగా ఈ సదస్సును నిర్వహించి ప్రపంచానికి గొప్ప సందేశాన్ని అందించడాన్ని ఆయన అభినందించారు.

డెస్క్

**SANJAY JAJU:**

వివిధ కీలక రంగాలలో సన్నద్ధతను సమీక్షించేందుకు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు తెలంగాణ జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. సాధారణం కంటే తక్కువ వర్షపాతం నమోదయ్యే అవకాశం ఉన్నందున జిల్లా స్థాయి ప్రత్యామ్నాయ ప్రణాళికలను సిద్ధం చేయాలని, విత్తనాలు, ఎరువుల లభ్యతను తెలుసుకోవాలని, పంటల మార్పిడిని ప్రోత్సహించాలని ఆదేశించారు. దీంతో పాటు సీజనల్ వ్యాధుల నివారణకు వివిధ శాఖల మధ్య సమన్వయం ఉండాలని, సురక్షితమైన తాగునీటి సరఫరాకు ప్రాధాన్యత ఇవ్వాలని , పాఠశాల మధ్యాహ్న భోజన వంటశాలల మౌలిక వసతుల కో సం స్థలాల గుర్తింపును వేగవంతం చేయాలన్నారు. ఈ సమావేశంలో రాష్ట్ర ఉన్నతాధికారులు కూడా పాల్గొన్నారు.

**DESK**

**POLICE JOB VACANCIES:**

పోలీస్ ఉద్యోగాల సంఖ్యను పెంచాలని డిమాండ్ చేస్తూ హైదరాబాద్ లో నిరసన తెలుపుతున్న నిరుద్యోగ అభ్యర్థులపై పోలీసులు లాఠీ ఛార్జ్ చేయడాన్ని కేంద్ర మంత్రి బండి సంజయ్ తీవ్రంగా ఖండించారు. యువకులపై కేసులు నమోదు చేసి వారిని పోలీస్ స్టేషన్ కు తరలించడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. వారిని తక్షణమే బేషరతుగా విడుదల చేయాలని విడుదల చేశారు. అంతేకాకుండా ఉద్యోగ ఖాళీల సంఖ్యను పెంచడంతో పాటు నియామక ప్రక్రియను వేగవంతం చేయాలని బండి సంజయ్ ప్రభుత్వాన్ని కోరారు.

**DESK**

**దొడ్డి కొమరయ్య**

తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట తొలి అమరుడు దొడ్డి కొమరయ్య 80వ వర్ధంతి సందర్భంగా హైదరాబాద్‌లోని సిపిఐ రాష్ట్ర కార్యాలయంలో ఆయనకు ఘన నివాళులర్పించారు. సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి ఈటీ నరసింహ, ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... కొమరయ్య త్యాగం నిజాం నిరంకుశత్వానికి , భూస్వామ్య వ్యవస్థకు వ్యతిరేకంగా సాగిన పోరాటాన్ని మరింత ఉధృతం చేసిందని కొనియాడారు. నేటి పాలకులు ప్రజా హక్కులను కాలరాస్తున్న తరుణంలో , సామాజిక న్యాయం కోసం దొడ్డి కొమరయ్య ఆశయాలను ముందుకు తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు.

డెస్క్

**GARIMA AGARWAL:**

తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో దొడ్డి కొమురయ్య త్యాగం నేటి తరాలకు స్ఫూర్తిదాయకమని, రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ గరిమ అగర్వాల్ పేర్కొన్నారు. సమీకృత జిల్లా కార్యాలయాలం బీసీ అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో నిర్వహించి న దొడ్డి కొమురయ్య వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రాపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం జిల్లా

కలెక్టర్ మాట్లాడుతూ... దొడ్డి కొమురయ్య పోరాటం తెలంగాణ చరిత్రలో నిలిచిపోయింద ని, అణగారిన వర్గాల హక్కుల సాధన కోసం ఆయన త్యాగనిరతి ప్రతి ఒక్కరికీ స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు.

**PTC, RS**

**ALLURI:**

సమాజంలో అన్యాయం జరిగినప్పుడు ప్రశ్నించడమే మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజుకు మనం ఇచ్చే నిజమైన నివాళి అని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అన్నారు. అల్లూరి సీతారామరాజు జయంతి సందర్భంగా హైదరాబాద్ ట్యాంక్ బండ్ వద్ద ఉన్న ఆయన విగ్రహానికి మంత్రి వాకిటి శ్రీహరితో కలిసి విక్రమార్క పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. కేవలం 27 ఏళ్ల ప్రాయంలోనే గిరిజనుల హక్కుల కోసం , దేశ స్వాతంత్ర్యం కోసం అల్లూరి చేసిన త్యాగం అనిర్వచనీయమని , ఆయన పోరాటం నేటి తరానికి స్ఫూర్తిదాయకమని కొనియాడారు.

**MIDDAY**

**JOB MELA-2026:**

తెలంగాణ ఇంటర్మీడియట్ విద్యా శాఖ, RDSDE సంయుక్తంగా నిర్వహించే అప్రెంటిస్‌షిప్ కమ్ జాబ్ మేళా ఈనెల 6వ తేదీ నుండి 14వ తేదీ వరకు ఐదు జిల్లాల్లో జరగనుంది. మేడ్చల్-మల్కాజ్‌గిరి, సికింద్రాబాద్, హన్మకొండ, మహబూబ్‌నగర్, నల్గొండ జిల్లాల్లోని ఎంపిక చేసిన ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో ఈ డ్రైవ్ లను నిర్వహిస్తారు. ఇటీవల ఉత్తీర్ణులైన వోకేషనల్ విద్యార్థులు, ఫ్రెషర్స్ ఈ మేళాకు అర్హులు. దీని ద్వారా అభ్యర్థులకు నేరుగా ప్లేస్‌మెంట్స్ తో పాటు నెలకు 9,600 స్టైపెండ్ లభిస్తుంది. ఆసక్తి గల అర్హులైన అభ్యర్థులు తమ రెజ్యూమేలు, సర్టిఫికేట్లు, గుర్తింపు కార్డులతో ఈ డ్రైవ్‌కు హాజరుకావచ్చు.

DESK

**అడ్లూరి లక్ష్మణ్**

బడుగు బలహీన వర్గాల అభ్యున్నతే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు. జగిత్యాల జిల్లా , ధర్మపురి మండలంలో నూతనంగా ఏర్పాటు చేసిన డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహాన్ని మంత్రి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ... భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ చూపిన సమానత్వం, సామాజిక న్యాయం , విద్య ద్వారా సాధికారత మార్గాన్ని ప్రభుత్వం అమలు చేస్తోందన్నారు.

**పీటీసీ, జగిత్యాల**

**ETHANOL**

ఇథనాల్ మిశ్రమ కార్యక్రమం 2018 నుండి విస్తృతమైన ఆటోమొబైల్ పరీక్షలు , సంప్రదింపుల బ్యాకప్‌తో సాగుతున్న ఒక శాస్త్రీయమైన ప్రక్రియ అని పరిశ్రమ నిపుణులు తెలిపారు. ఇంజనీర్స్ ఇండియా లిమిటెడ్ , టయోటా కిర్లోస్కర్ మోటార్స్ ప్రతినిధులు తెలిపిన వివరాల ప్రకారం.. ఇథనాల్ అనేది మొక్కల ఆధారితమైన అత్యంత స్వచ్ఛమైన ఇంధనం. ఇది వాతావరణ మార్పులపై సమర్థంగా పోరాడుతూ, కర్బన ఉద్గారాలను తగ్గించడంలో కీలక పాత్ర పోషిస్తుంది.

**NSD**

**సర్**

ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (సర్) ను పకడ్బందీగా నిర్వహించాలని నల్లగొండ జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ బిఎల్ఓ లను ఆదేశించారు. మిర్యాలగూడ మున్సిపాలిటీ 3వ వార్డులో 1 లక్ష 33 వేల 134 పోలింగ్ కేంద్రాల పరిధిలో బిఎల్ఓ లు నిర్వహిస్తున్న సర్ కార్యక్రమాన్ని పరిశీలించారు.

పిటిసి, నల్గొండ